

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 149 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 24 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





## ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ

# నిరసనలు

## లోగోను ఆవిష్కరించిన సిఎం రేవంత్

- పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు
- బిసి బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం
- కెసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం
- గాంధీభవన్ సమావేశంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలు




**హైదరాబాద్, ఆగస్ట్23(సమయజ్యోతి):** ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు.

మిగతా 2 లో

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

-పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్
-ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
-ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్



**న్యూఢిల్లీ,ఆగస్ట్23(సమయజ్యోతి):** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు.

### 2026లో తమిళనాడులో

## చరిత్ర సృష్టిస్తాం

### నటుడు విజయ్

- మధురై సభను విజయవంతం చేసిన మద్దతుదారులకు విజయ్ కృతజ్ఞతలు
- విమర్శల్లోని మంచిని మాత్రమే స్వీకరించి ముందుకు సాగుతామని వెల్లడి
- విభజన శక్తులకు, కపట రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టీకరణ
- 1967, 1977 నాటి చారిత్రక తీర్పు 2026లో పునరావృతమవుతుందని ధీమా

### పని మాత్రమే రాజకీయాల మాతృభాష అని కీలక వ్యాఖ్య



తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 1967, 1977లలో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చినట్టే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు కూడా ఘన విజయాన్ని అందిస్తారని ఆయన అన్నారు. మధురైలో జరిగిన పార్టీ రెండో రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం కావడంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.మధురై సభను చరిత్రలో ఒక కీలక మలుపుగా అభివర్ణించిన విజయ్, సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తన హృదయం గర్వంతో, ఆనందంతో నిండిపోయిందని తెలిపారు. "సముద్రమంతా మధురైలో కలిసినట్టుగా ప్రజలు తరలివచ్చారు. ఇంతటి ప్రేమను పొందడానికి నేనేం తపస్సు చేశానో అర్థం కావడం లేదు. మీరంతా నా కుటుంబంగా దొరికినందుకు ఆ భగవంతుడికి, ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.తమ రాజకీయాలు ఎల్లప్పుడూ విభజన శక్తులకు, ప్రభుత్వంలోని కపట నాటకాలకు వ్యతిరేకంగానే ఉంటాయని విజయ్ స్పష్టం చేశారు. "మా స్పష్టమైన, రాజీలేని వైఖరిని ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఇకపై ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు సాగుతాం. ఎందుకంటే, పనే రాజకీయాల మాతృభాష" అని ఆయన అన్నారు. తమపై వచ్చే విమర్శల నుంచి కేవలం మంచిని మాత్రమే స్వీకరించి, ప్రతికూలతలను చిరునవ్వుతో తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సమావేశం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన పార్టీ ఆఫీస్ బేరర్లు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలకు విజయ్ ధన్యవాదాలు తెలిపారు. తమ రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలు, నిజాయతీ పునాదులపై ప్రజా కేంద్రకంగానే సాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు. స్వచ్ఛమైన, ప్రజల కోసం పనిచేసే రాజకీయ అధికారాన్ని సాధించి తీరుతామని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో



### 5 లక్షలతో పేదల ఇంటి

# నిర్మాణం అసాధ్యం

### కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి

### మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ

### మల్కాజిగిరి సమస్యలపై చర్చ

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):** బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు.



మిగతా 2 లో

### సిరిసిల్ల కార్మికులను

# ఆదుకోండి

### రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు.

### ఓట్ చోర్ ఆందోళన

# మూర్ఖత్వం



మిగతా 2 లో

### అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):** బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో

మొదటిపేజీ తరువాయి

# ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు

ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపు నిచ్చారు. రాహులం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటీఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు

మొదటిపేజీ తరువాయి

# 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిపెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

మొదటిపేజీ తరువాయి

# ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్ఎస్ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శతృవులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

మొదటిపేజీ తరువాయి

## సిరిసిల్ల కార్మికులను

# ఆదుకోండి

బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-÷-ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ-ఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరికీ పక్కా గృహాలు ఇవ్వాలి - బిజెపి

## యూరియా కొరతపై రాష్ట్రం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటోంది .

## కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్

జూలూరుపాడు ఆగస్టు 23సమయజ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తోందని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కొమరం భీం విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం వద్ద ముగిసింది. అనంతరం అక్కడే ధర్నా చేపట్టి తాహసిల్దార్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ “సీతారాం ప్రాజెక్ట్ ద్వారా మండలంలోని రైతు భూములకు వెంటనే నీరు అందించాలి. భూములు కోల్పోయిన రైతులను విస్మరించి వేరే ప్రాంతాలకు నీరు మళ్లించడం అన్యాయం. ఇళ్ల విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటు చర్య. కేంద్రం ఇచ్చిన వాటాతో పాటు అర్హులైన ప్రతి పేదవారికి పక్కా గృహాలు ఇవ్వాలి” అని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను తెలుసు కోవడానికి పొలాల్లోకి వెళ్లినట్లు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ తెలిపారు. “రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది. ఇప్పటికైనా వాటిని నెరవేర్చాలి” అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, మండల అధ్యక్షుడు భూక్య రమేష్, నున్న రమేష్, దుదుకూరు కార్తీక్, మిశ్రా సిరుపరపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, అన్నవరపు సత్య నారాయణ, నిమ్మటూరి రామారావు, ధారావత్ బాలకిషన్, భూక్య రాంబాబు, చరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.





మొదటిపేజీ తరువాయి

# మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు‘ అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# అధికారులు ప్రజల కోసం నిష్పక్షపాతంగా పనిచేయాలి.

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

## లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ కాపీలను అందించిన ఎమ్మెల్యే

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలు చెల్లించే ట్యాక్స్ లతోనే తో జీతాలు తీసుకునే అధికారులు ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు.ప్రజలు ఓట్లు వేస్తేనే ప్రభుత్వాలు ఏర్పడతాయని అలాంటప్పుడు ప్రజల కోసం పనిచేయాలే తప్ప ఏ రాజకీయ పార్టీకి,నాయకుని కోసం పని చేయవద్దని అన్నారు.ఆదిలాబాద్ జెడ్పీ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం,ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ అర్బన్ మండలంలో 85,రూరల్ లో 205,మావల మండలంలో 48 మంది లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ ప్రొసెడింగ్ కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి పేదల ఇండ్ల కోసం ఎన్ని ప్రతిపాదనలు వచ్చిన వాటిని మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.రాజకీయ పార్టీలు,ప్రభుత్వాలు,నాయకులు వస్తుంటారు పోతుంటారని కానీ ఉద్యోగం సాధించిన తర్వాత పదవి విరమణ పొందే వరకు ప్రభుత్వ ఉద్యోగి ప్రజల కోసం పనిచేయాలని కోరారు.ప్రభుత్వం అంటేనే ప్రజలని,ప్రజల నుండి టాక్స్ ల రూపంలో వచ్చే నిధులతోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు.కావున రాజకీయాలతో సంబంధం లేకుండా చిట్ట చివర ఉన్న పేదలకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు.అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సైతం నెరవేరుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# అక్రమ వడ్డీ వ్యాపారుల పై కఠిన చర్యలు: సిపి సాయి చైతన్య

## పోలీసుల మెరుపు దాడుల్లో చెక్కులు, బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్లు, నగదు లభ్యం

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ డివిజన్ పోలీసులు అక్రమ వడ్డీ వ్యాపారులపై శనివారం తెల్లవారుజామున దాడులు నిర్వహించినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.నిజామాబాదులో చెక్కులు137, వాటి విలువ 10,14,11,370/- ఆర్మూర్ లో చెక్కులు 62, వాటి విలువ 30,36,000/- ,నిజామాబాదులో ప్రామిసరీ నోట్లు 170, వాటి విలువ 7,10,73,870/-, ఆర్మూర్ లో ప్రామిసరీ నోట్లు 324, వాటి విలువ 4,97,10,000/-,ఆర్మూర్ లో బాండ్ పేపర్లు 49, వాటి విలువ 1,85,30,500 /- ,నిజామాబాదులో ల్యాండ్ డాక్యుమెంట్స్ 99, ఆర్మూర్ లో 05, నిజామాబాదులో నగదు మొత్తం రూపాయలు 1,21,92,750/- లభ్యమైనట్లుగా తెలిపారు.

# సబ్ కలెక్టర్ కు జాతీయ చిహ్నం బహుకరణ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియాకు షాహిద్ కలిసి రాష్ట్రపతి భవన్ నుండి అందిన జాతీయ చిహ్నాన్ని బహుకరించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మీసేవ ఆధార్ కేంద్రాల పలు అంశాలపై చర్చించారు. ప్రజలకు ఆధార్ సేవలు సక్రమంగా అందించాలని సూచించారు. మీసేవ నిర్వాహకులు షహాద్ ఫహద్, తాడెం రాకేష్, కానూరు రాకేష్ పాల్గొన్నారు.



# ఉమ్మడి మండల బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ ఏర్పాటు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ ఉమ్మడి మండల బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ ఏర్పాటు జరిగింది. మండల ప్రయివేటు స్కూల్ అధ్యక్షుడిగా లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ, సెక్రెటరీగా న్యూ హరిజోన్స్ స్కూల్ కరస్పాండెంట్ భూస రత్నాకర్, ట్రేసరర్ గా లిటిల్ ఫ్లవర్ స్కూల్ హాజమత్ పాషా ఎంపికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు షఫీ, డివిజన్ ప్రెసిడెంట్ గిరి, సెక్రెటరీ రవీందర్, ట్రేసరర్ హరీష్, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.




# రెసిడెన్సియల్ డీగ్రీ బాలికల కళాశాలలో వైద్య శిభిరం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

అంకోలి డాక్టర్ సర్ఫరాజ్ గారి ఆదేశాలతో మావల సబ్ సెంటర్ లొని ఆదర్శ నగర్ బట్టి సవర్గాం రోడ్ పక్కనే ఉన్న డీగ్రీ కాలేజీ,హాస్టల్ నందు మెడికల్ క్యాంపు నిర్వహించినట్టు మావల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం డా శీరిష పడిగేలవార్ తెలియజేసినారు,ఇట్టి క్యాంపు లో 78 మందివిద్యార్థినిలకు పరీక్షించి సంబంధిత రోగాలకు మందుగోళీలు ఇచ్చి, జ్వరం ఉన్న ఐదుగురికి రక్త నమూనాలు సేకరించడం జరిగింది,జ్వరం, సర్ది, జలుబు, నీరసం, శరీరనొప్పులు కల్గిన పిల్లలకు మందు గోళీలు ఇచ్చి నారు,హాస్టల్ లో ప్యూరిఫాయిడ్ నీటిని, వంటగదిని, స్టోర్ గదిని, శానిటేషన్ గూర్చి ఇంచార్జి మేడం విజయ లక్ష్మి గని అడిగినట్టు సూపర్ వైజార్స్ అడిగినారు, పిల్లలు ప్రతి ఆదివారం వ్యక్తిగత పరిశుభ్రత గోర్లు కత్తిరించు కోవడ%శీ%, పక్కబట్టలు శుభ్రం గా ఉతికి అరబెట్టుకోవాలని సూపర్ వైజార్ సుభాష్ తెలియజేసినారు, కార్యక్రమం లో సెంటర్ఆరోగ్య కార్యకర్త ఇర్ఫానా ఆడపిల్లలను వ్యక్తిగత పరిశుభ్రత గూర్చి ప్రత్యేకంగా వివరించారు,ఇట్టి కార్యక్రమం లో అంకోలి వైద్య బృందం బొమ్మెత సుభాష్, ఆడే సురేష్, ఏం ఎల్ హెచ్ పి శీరిష పడిగేలవార్, ఎ. ఎన్, ఏం, ఇర్ఫానా, కార్యకర్త శాంతా బాయి, అధ్యపకురాలు భాగ్య లక్ష్మి, విజయలక్ష్మి, ఆశమ్మ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు,



# ఘనంగా జననేత బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 23 బజార్ హత్నూర్**

నా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు, మీ ఆశీర్వాదాలే నాకు బలం ఆడే గజేందర్హాజరైన మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, నిర్మల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్, ఇచ్చోడ బ్లాక్ ఆత్మ చైర్మన్, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ఎంపీపీలు,మాజీ చైర్మన్లు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ముందుగా తన స్వగ్రామం వద్ద తల్లితండ్రుల ఆశీర్వాదం తీసుకొని నేరడిగొండలోని ఆయన క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న ఆడే గజేందర్ ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు మరియు కార్యకర్తల కోరిక మేరకు భారీ ర్యాలీతో నేరడిగొండ పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి సంబరాలు జరుపుకుంటున్న లక్ష్మీ ఫంక్షన్ హాల్ కు కార్యకర్తలతో,అభిమానులతో, నాయకులతో కలిసి చేరుకున్న ఆడే గజేందర్ కు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించి అందరూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారు పేరు, మచ్చలేని నాయకుడు , సౌమ్యుడు, కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రతిక్షణం ప్రజలకోసం జీవిస్తున్న నాయకుడు గజేందర్ అని ఆయన నాయకత్వంలో పార్టీ రోజు రోజుకు దూసుకోతున్నాదని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని అందరూ కలిసి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ నాపై ఇంత అభిమానంతో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా వారి ధన్యవాదాలు తెలుపుతున్న అని మీ ఆశీర్వాదాలే నాకు బలం అని మీకు ఏ అపద వచ్చిన నేను ఉన్నాని, ఎల్లవేళలా అందరికీ రుణపడి ఉంటానని అన్నారు





# సీపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

తెలంగాణ రాష్ట్రంలో సీపీస్ నీ రద్దుచేసి ఓపిఎస్ ని అమలు చేయాలని చేయాలని టి. ఎస్. సి. పి. ఎస్ ఇ యూ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా పిలుపుమేరకు నల్ల బ్యాడ్జిలతో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం అమరచింత మండల వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు తహసీల్దార్ రవి కుమార్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీస్ మండల అధ్యక్షుడు రమేష్ సీపీస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి గౌస్, సిఆర్పి స్వామి జూనియర్ అసిస్టెంట్లు యాదయ్య రామాంజనేయులు, రవి, వెంకటేష్, చంద్రకళ,లక్ష్మీదేవి టీచర్లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 24 బజార్ హత్నూర్**

సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ బోథ్ నియోజక వర్గం ఇంచార్జి ఆడే గజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న మండల అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపిస్తూ ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ ఇమామ్ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు కుర్మా సదానందం ,కంచం లక్ష్మన్ మైనార్టీ చైర్మన్ ఎండి రంజాన్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, ఆత్మ డైరెక్టర్ జింక మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, ఎండి సాజిత్, బొడ్డు దత్తు ఎండి రషీద్ గురుమూర్తి అవినాష్, ఎండి జాకీర్, హఫీజ్, షికారి, తుకారం, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియా,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరాలు పెట్టండి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**



వినాయక మండపాల వద్ద తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కొరకు సేవ దృక్పథంతో యువజన సంఘాలతో, భక్తులతో పలు సేవా సంస్థలతో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరిన తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూమంచిర్యల జిల్లా వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాల వద్ద యువజన సంఘాలతో భక్తులతో పలు సేవా సంస్థలతో రక్తదాన శిబిరాలు నిర్వహించి మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వైద్యం పొందుతున్న తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రాణదాతలు కావాలని అన్నారు. మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో 822 మంది రక్తం ఎక్కించుకుంటూ వైద్యము పొందుతున్నారని వీరందరికీ రక్తము సరిపోవడంలేదని, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కొరకు రక్తం దొరకక మృత్యువతో పోరాడుతున్నారని తెలిపారు. వీరందరికీ ఉచితంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ తరఫున రక్తం ఎక్కిస్తున్నారని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, కిడ్నీ దయాలసిస్ పేషెంట్లకు, రక్తహీనత కలవారికి, అత్యవసర ఆపరేషన్లు చేసుకునే వారికి రక్తం అవసరం ఉన్న ప్రతి పేషెంట్ కు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వీరందరికీ రక్తము బ్లడ్ బ్యాంకు రెడ్ క్రాస్ సొసైటీ ఉచితంగా జిల్లావ్యాప్తంగా అందిస్తుందని అన్నారు. రక్తదాతలు ఎవరైనా ఈ కాసర్ల శ్రీనివాస్ 9849643083 నెంబర్ కి ఫోన్ చేయవలసిందిగా కోరుకుంటున్నానని అన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 23**

**బజార్ హత్నూర్ బోథ్**

విమలాకర్ ఫౌండేషన్ మరియు కిమ్స్ రీసెర్చ్ అండ్ ఫౌండేషన్ సెంటర్ సౌజన్యంతో ప్యూపిల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో నిర్వహించిన ఉచిత జీఐ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి బోథ్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి సుమారు 400 మంది పైగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రక్తపరీక్షలు సీబీపీ, సీరమ్ క్రియాటినిన్, రాండమ్ బ్లడ్ షుగర్, లివర్ ఫంక్షన్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్ తో పాటు ఎండోస్కోపీ, అల్ట్రాసౌండ్ (అబ్డమెన్ %ಒ% పెల్విస్), ప్రాక్టోస్కోపీ, ఈసీజీ వంటి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఫలితాలను అందజేశారు. రిపోర్ట్ ల ఆధారంగా వైద్యులు మందులను సూచించారు. వ్యాధి లక్షణాలను బట్టి ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి మార్పులపై సలహాలను సూచనలను వైద్యులు అందించారు. అనంతరం డా. విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ బోథ్ ప్రాంతంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం తృప్తిని కలిగించిందని అన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించుకోవడం ఎంతో అవసర మని అన్నారు. ఈ కార్యక్రమాన్ని



విజయవంతంగా నిర్వహించ డానికి సహకరించిన డాక్టర్లు, వైద్య సిబ్బంది మరియు వాలంటీర్లకు టీమ్ విమలాకర్ ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ లో శనివారం బాధిత పల్లాటి రాజ నర్సయ్య కుటుంబానికి గూడెం వాస్తవ్యులు చిట్నేని వెంకటేశ్వరరావు మాధవి దంపతులు 5 వేలు వితరణ చేశారు. దాతలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పాత్రికేయులు కొల్లూరు శంకర్ పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజ కీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్ర పోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించి నంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాత శత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముం దుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోపే అబ్బంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్దత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించు కున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్‌ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్‌ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు.

# అక్షర యోధులు దాశరథి రంగాచార్య



సాహితీవేత్త, అక్షర యోధులు నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ నినదించిన కృష్ణ మా చార్యుల సోదరుడు దాశరథి రంగాచార్యదాశరథి రంగాచార్యులు 1928, ఆగస్టు 24 న మహబూబాబాదు జిల్లా, చిన్నగూడూర్ మండలంలో జన్మించారు. ఆయన సోదరులు కవి, సాయుధపోరాట యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. సాయుధపోరాట కాలంలో ఉపాధ్యాయునిగా, గ్రంథపాలకునిగా పనిచేశారు. సాయుధపోరాటం ముగిసాకా సికిందరాబాద్ పురపాలక కార్పోరేషన్‌లో 32 ఏళ్ళు పనిచేసి ఉద్యోగవిరమణ చేశారు.నైజాం రాజ్యంలో నిజాం పాలన కాలంలో జన్మించిన దాశరథి రంగాచార్య ఎదుగుతూండగా ఆంధ్రమహాసభ, ఆర్య సమాజాలు వేర్వేరుగా నిజాం పాలనలోని లోపాలను ఎదుర్కొంటున్న తీరుకు ఆకర్షితులయ్యారు. తండ్రి సనాతనవాది ఐనా అన్నగారు ప్రఖ్యాత కవి, అభ్యుదయవాది కృష్ణమాచార్యుల సాంగత్యంలో అభ్యుదయ భావాలను, విప్లవ భావాలను అలవర్చుకున్నారు. అసమానతలకు, అణచివేతకు నిలయంగా మారిన నాటి నైజాం సమాజాన్ని గమనించి పెరిగిన రంగాచార్యులు 1945ల్లో ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో క్రియాశీలకమైన పాత్ర పోషించారు.తండ్రి కుటుంబ కలహాల్లో భాగంగా తల్లినీ, తమనూ వదిలివేయడంతో అన్నతో పాటుగా ఉంటున్న రంగాచార్యులకు ఆపై సాయుధ పోరాటంలో కృష్ణమాచార్యులను అరెస్టు చేయడంతో చిన్న ప్రాయం ముగిసేలోపే కుటుంబ బాధ్యతలు స్వీకరించాల్సి వచ్చింది. కుటుంబ బాధ్యతల కారణంగా గ్రంథపాలకునిగా, ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే ఆనాటి సమాజంలో అసమానతల గురించి ప్రజలను చైతన్య పరిచారు. ఆ క్రమంలో రంగాచార్యుల కుటుంబంపై నైజాం ప్రభుత్వ అనుకూలురు, భాగస్వాములు దాడిచేసినా వెనుదీయలేదు. పోరాటం కీలకదశకు చేరుకున్న కాలానికిలో చేరి సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో రంగాచార్యులు తుపాకీ బుల్లెట్టు దెబ్బ తప్పించుకుని ప్రాణాపాయాన్ని కూడా ఎదుర్కొన్నారు. తెలంగాణా సాయుధ పోరాటం నాటి స్థితిగతులు, ఆ కాలంలోని దారుణమైన బానిస పద్ధతులను దాశరథి రంగాచార్యులు చిల్లర దేవుళ్ళు, మోదుగుపూలు, జనపదం నవలల్లో చిత్రీకరించారు. చిల్లర దేవుళ్ల నవలలో సాయుధపోరాటం ముందు స్థితిగతులు, మోదుగుపూలు నవలలో తెలంగాణ సాయుధ పోరాటకాలం నాటి పరిస్థితులు, అనంతర పరిస్థితులు "జనపదం"లో అక్షరీకరించారు. వట్టికోట ఆళ్వారుస్వామి ప్రజల మనిషి, గంగు వంటి నవలల ద్వారా నాటి జీవన చిత్రణ చేయాలనే ప్రయత్నం ప్రారంభించారు. ఆ నవలల ప్రణాళిక పూర్తి కాకుండానే ఆళ్వారు స్వామి మరణించారు. సాయుధపోరాట యోధులుగా, సాహిత్యవేత్తలుగా ఆళ్వారు స్వామికీ, రంగాచార్యులకూ సాన్నిహిత్యం ఉండేది. దాశరథి రంగాచార్యులు రాసిన "చిల్లర దేవుళ్లు" నవల సినిమాగా తీశారు. టి.మాదవరావు దర్శకత్వంలో నిర్మించిన చిల్లర దేవుళ్ళు ఈ చిత్రం ఘనవిజయం సాధించింది. పలు భాషలలోకి అనువాదమైంది. రేడియో నాటకంగా ప్రసారమై బహుళప్రాచుర్యం పొందింది. దాశరథి రంగాచార్యులు విశిష్టమైన సాహిత్యాన్ని సృష్టించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. తెలంగాణ పోరాట క్ర వా ని కి నవలల రూపం కల్పించడం, తెలంగాణ ప్రాంత చారిత్రిక, సామాజిక, రాజకీయ పరిణామాలకు ప్రతిబింబంగా రచించిన ఆత్మకథ జీవనయానం వంటివి సాహిత్యంపై చెరగని ముద్ర వేశాయి. వేదం లిపిబద్ధం కారాదనే నిబంధనలు ఉండగా ఏకంగా తెలుగులోకి అనువదించడం వంటి విప్లవాత్మకమైన పనులు చేపట్టారు. తెలుగులోకి వేదాలను అనువదించిన వ్యక్తిగా ఆయన సాహిత్యచరిత్రలో స్థానం సంపాదించుకున్నారు. దాశరధి రంగాచార్యుల "చిల్లర దేవుళ్లు" నవలకు ఆంధ్ర సాహిత్య అకాడెమీ పురస్కారం పొందారు. వేదాలను అనువదించి, మహాభారతాన్ని సులభవచనంగా రచించినందు వల్ల రంగాచార్యులను, "అభినవ వ్యాసుడు" బిరుదు ప్రదానం చేశారు. 21-1-1994న ఖమ్మంలో సాహితీ హారతి ఆధ్వర్యంలో వెండి కిరీటాన్ని పెట్టి రంగాచార్యులు దంపతులకు సత్కరించారు. వేదానువాదం, ఇతర విశిష్ట గ్రంథాల రచన సమయంలో దాశరధి రంగాచార్యులకు విశేషమైన సత్కారాలు, సన్మానాలు జరిగాయి. 1990లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, గుంటూరు జిలాశాఖ వారిచే అమరజీవి పులుపుల వెంకట శివయ్య సాహితీ సత్కారం జరిగింది 2000లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాహిత్యంలో విశిష్ట పురస్కారం వరించింది దాశరధి 2015, జూన్ 8 కన్నుమూశారు.ప్రతి కవి రచయిత వీరిని స్ఫూర్తిగా తీసుకుని రచనలు చెయ్యాలి వీరు పుట్టిన మహబూబాద్ జిల్లాకు దాశరధి జిల్లాగా పేరు పెట్టాలి వీరి జయంతి ని గ్రామ గ్రామాన నిర్వహించాలి కుందారం

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్**
**భూపాల్ పల్లి జిల్లా**
**ఆగస్ట్ 24 న కవి రచయిత దాశరధి రంగా చార్య జయంతి సందర్భంగా**

# గణేష్ మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు : ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, ఆగస్టు 23.**

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల గణేష్ మండప నిర్వాహకులు తీసుకోవలిసిన జాగ్రత్తల గురుంచి ఒక ప్రెస్ నోట్ లో తెలిపారు.

1) గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా online లో అప్లై చేసుకొని సంబందిత పత్రాలు police స్టేషన్ లో ఇవ్వగలరు.
(ఆన్లైన్ పోర్టల్ లింకు : https://policeportal.tspolice.gov.in/index.htm ను సందర్శించి తగు వివరాలను నమోదు చేసుకొని ,వాటి యొక్క ప్రింట్ అవుట్ ను సంబందిత పోలీస్ స్టేషన్ లో సమర్పించగలరు)

2) Onlineలో అప్లై చెసుకున్న తర్వాత వచ్చే QR code ని మీ గణేష్ మండపం లో, మీ మండపం దగ్గరికి వచ్చే పోలీస్ అధికారికి కనబడే విధంగా ఉంచగలరు.

3) గణేష్ మండపానికి పైన విద్యుత్ తీగలు తగలకుండా విద్యుత్ స్తంభానికి దూరంగా మండపం ప్రతిష్టించుకోగలరు.

4) విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని మాత్రమె గణేష్ మండపానికి విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి .

5) గణేష్ మండపం లో అగ్ని ప్రమాద జాగ్రత్తలు తీసుకోవాలి. గణేష్ మండపానికి దగ్గరగా నీటి తో నిండిన బకెట్, ఇసుక తో నింపిన బకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలి.

6) గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా %జజ% కామెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

7) గణేష్ మండపం లో ఏర్పాటు చేసుకున్నటువంటి విద్యుత్ తీగలు మండపానికి వచ్చే భక్తులకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి మరియు విద్యుత్ తీగల జాయింట్ లను టేప్ తో వేయాలి.

8) గణేష్ మండపం లో ఎల్లప్పుడూ రాత్రి సమయంలో గాని పగలు సమయం లో గాని కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండేటట్లు చూసుకోవాలి.

9) చుట్టు ప్రక్కల నివసించే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దాన్ని ఇచ్చే లౌడ్ స్పీకర్స్ ని ఉపయోగించకపోవడమే మంచిది.


10) రోడ్డు కి దగ్గర కాని రోడ్డు మీద కాని గణేష్ మండపం ఏర్పరచుకున్నట్లయితే వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది కలిగేట్లు ఉండకూడదు.

11) గణేష్ స్తాపన గురించి గాని నిమజ్జనం గురించి గాని వేరే సామాజిక వర్గానికి ఇబ్బంది కలిగించే విధంగా సోషల్ మీడియా లో అసత్య ప్రచారం చేయకూడదు.

12) నిమజ్జన సమయంలో సంభవించే ప్రమాదాలను నివారించడానికి మీరు కొన్ని నియమాలను అనుసరించడం ద్వారా మీ గణేష్ చతుర్థిని సంతోషంగా మరియు సురక్షితంగా చేసుకోగలరు.

13) ఊరేగింపులు
నిమజ్జన ఊరేగింపులో అన్ని వయసుల భక్తులు పాల్గొంటారు. ఈ ఊరేగింపులలో భక్తులందరూ రోడ్లపై నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని జరుపుకుంటారు. ఊరేగింపు ప్రారంభించే ముందు, ఊరేగింపు ఏ మార్గంలో వెళ్తుందో మీరు ఎల్లప్పుడూ ఆలోచించాలి. ఊరేగింపును నడిపించే బాధ్యత కనీసం ఇద్దరికి అప్పగించాలి. ఒకరు రోడ్డు ట్రాఫిక్‌కు మార్గనిర్దేశం చేయాలి మరియు మరొకరు సరైన మార్గంలో ఊరేగింపును నడిపించాలి. ఊరేగింపులకు ఇరువైపులా తాళ్లు పట్టుకోవడానికి కనీసం నలుగురు వ్యక్తులు ఉండాలి. దీంతో ఊరేగింపులు సులువుగా ముందుకు సాగడంతోపాటు ప్రమాదాలు జరగకుండా వాహనాలకు సౌకర్యంగా ఉంటుంది . ఊరేగింపులో పాల్గొనే తల్లులను వారి స్వంత పిల్లలను చూసుకోమని అడగండి.

14) లిక్రాకర్స్లి
మీరు బహిరంగ మరియు విశాలమైన ప్రదేశంలో క్రాకర్లను వెలిగించేలా



చూసుకోవాలి. రోడ్లపై జనసంచారం ఎక్కువగా ఉండడం వలన ప్రమాదకరం కాబట్టి రోడ్లపై ఊరేగింపులు జరుగుతున్నప్పుడు మీరు క్రాకర్స్ వెలిగించడం మానుకోవాలి. ఇది కాలుష్యాన్ని నివారించడానికి ఏకైక మార్గం కాదు.

15) నిమజ్జన ఊరేగింపు సరైన సమయానికి ప్రారంభం కావాలి. ఊరేగింపులు ఆలస్యంగా బయలు దేరితే రోడ్లపైనే జనం రద్దీగా ఉంటారు. అధిక శబ్ద కాలుష్యం కలిగించే %ఐజే% లకు అనుమతిలేదు. కేవలం రెండు బాక్స్ లకు మాత్రమే అనుమతించ బడుతాయి. రోడ్లపై బిగ్గరగా సంగీతం మరియు మ్యూజిక్ బ్యాండ్ ప్లే చేయడానికి బదులుగా మీరు ఊరేగింపు సమయంలో ఆర్తి లేదా గణేష్ వందన లేదా జై గణేష్, జై గణేష్ కీర్తనలు పాడవచ్చు. మీరు లెజిమ్ లేదా తాల్ వంటి సాంప్రదాయ వాయిద్యాలను కూడా ఉపయోగించవచ్చు. ఇది శబ్ద కాలుష్యాన్ని నివారిస్తుంది.

16) నిమజ్జన ఊరేగింపులో రసాయన సంబంధిత రంగులను మరియు ఏ ఇతర పౌడర్స్ ని చల్లడం లాంటివి చేయకూడదు.

17) నిర్ణిత సమయానికే మరియు మీకు కేటాయించిన సమయానికే గణేష్ నిమజ్జం చేయాలి.

18) ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లయితే %డాశీర్రజుఐూ కోఱఃజుఱ% లో గాని 100 నంబర్ కి డయల్ చేసి ఫిర్యాదు చేయగలరు.

19) నిమజ్జనం చెరువులో కాని వాగులో కాని ఇతర నీళ్ళు నిల్వ ఉన్న ప్రదేశాలలో వేసేటప్పుడు నీటి లోతు తెలియనప్పుడు అందులో దిగి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. చిన్న పిల్లలను వెంట తీసుకోకపోవడమే మంచిది, వినాయకుడిని నిమజ్జనంకి తీసుకువెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోగలరు.

పైన పేర్కొన్న సూచనలను పాటించాలని ఆమె కోరారు.

# రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ కు సన్మానం

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్

ఏఐ సాయంతో గోండి, కొలామి లాంటి భాషల్లో వార్తలు అనువాదం చేస్తూ, గోండి బాష లో సైతం మహా భారతాన్ని అనువాదం చేసి, అంతరించిపోతున్న ఆదిమ, గిరిజన బాషల పరిరక్షణకు ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ చేస్తున్న కృషి అభినందనీయమని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి తేనేటి విందును స్వీకరించి తిరిగి వచ్చిన తొడసం కైలాష్ శనివారం గుడిహత్నూర్ మండలం లోని తోషం గ్రామంలో శాలువాతో సన్మానించి అంబేద్కర్ ఫొటో బహుకరించారు. ఈ సందర్భంగా సత్యరాజ్ మాట్లాడుతూ ఆదివాసీ సంప్రదాయాలను, బాషలను సంరక్షిస్తూ, గోండి భాషలో పండోక్న మహా భారత్ కథ అనే పుస్తకాన్ని సైతం రాయడం గర్వించదగ్గ విషయమని ఇట్టి విషయాన్ని మన్ కీ బాత్ లో దేశ ప్రధాని సైతం ప్రశంశించారని ఆయన అన్నారు. అలాగే ఏఐ సాయంతో గోండి, కొలామిలో వార్తలను అనువాదించడం వందలాది పాటలు రాయడం, పాడడం లాంటివి చేస్తు ఆదివాసీ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఒక గొప్ప లక్ష్యంతో పని చేస్తున్న కైలాష్ గారి కృషి మరువలేనిదని ఆయన అన్నారు.కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు రాహుల్, గ్రామ పటేల్ మెస్రం భగవన్ దాస్,స్థానికులు సోయం సతీష్, మురళి, వెంకటి,నారాయణ సీతారాం,కలబాయి, లక్ష్మి బాయి సత్తెమ్మ తదితరులు ఉన్నారు.



# పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారంఆయన కలెక్టరేట్ లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులపై అవగాహనా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో 2,000 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా ఇట్టి విగ్రహాలను పంపిణీ జరుగుతుందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఆది దేవుడైన వినాయకుడిని మట్టితో తయారు చేసి పూజించటం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, మన ఆకాంక్షలు నెరవేరుతాయని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ కు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ జ్యోతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రాంచందర్, తహశీల్దార్ ఫారూక్ పాల్గొన్నారు.



# గణపతి ఉత్సవాలు సామరస్యంగా జరుపుకోవాలి

## ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏఎస్ఐ సురేందర్ బాబు...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని కృష్ణ పోలీస్ స్టేషన్లో శనివారం కృష్ణ పోలీసులు సన్నహాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల గణేష్ ఉత్సవాల కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.ఎంపీడీఓ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా 11రోజులు ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఏఎస్ఐ సురేందర్ బాబు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రతి వినాయక మండప కమిటీ నిర్వహకులు ఆన్లైన్ లో లేదా మీ సేవలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. లేనియెడల కృష్ణ పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ ఆన్లైన్ విధానం మండలంలోని ఎన్ని గణపతి మండపాలు ఉన్నాయి అని సులువుగా తెలుస్తుంది కాబట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా గణపతి మండపాల దగ్గర సౌండ్ సిస్టం ఎక్కువ పెట్టకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు.విద్యుత్ కు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. గణేష్ ఊరేగింపులో మరియు నిమజ్జనంలో చాలా జాగ్రత్తగా కమిటీల సభ్యులు పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో షేక్ సర్ఫరాజ్, పల్లె సురేష్ ఆయా గ్రామాల నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎర్ర సూర్యుడు (సురవరం) అస్తమయం

## విప్లవ పోరాటయోధుడు సురవరం మరణం పేదల పార్టీకి తీరని లోటు

### సురవరం సొంత గ్రామం కంచుపాడు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

భారత కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం పేదల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీలో విషాదఛాయలు అలముకున్నాయి. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచి అంచలంచెలుగా జాతీయస్థాయి వరకు ఎదిగిన నాయకులలో సురవరం మొట్టమొదటి నాయకుడిగా చెప్పవచ్చు సురవరం సుధాకర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం కోండ్రావుపల్లి గ్రామంలో ఆయన అమ్మమ్మ ఇంట్లో 1942 మార్చి 25న జన్మించారు. తల్లితండ్రులు ఈశ్వరమ్మ వెంకటరామిరెడ్డి దంపతులకు చెందిన సురవరం సుధాకర్ రెడ్డి తన అమ్మమ్మ స్వగ్రామమైన నాగర్ కర్నూల్ కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని కొండ్రావుపల్లి గ్రామంలో జన్మించిన ఆయన స్వగ్రామం ఉమ్మడి జిల్లాలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామానికి చెందిన సురవరం సుధాకర్ రెడ్డి తన రాజకీయ ప్రస్తానని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుగులేని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా పేరుపొందారు. గద్వాల జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గం కంచు పాడు గ్రామానికి చెందిన సురవరం సుధాకర్ రెడ్డి విద్యాభ్యాసం కోసం సమీపంలో ఉన్న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా లో విద్యాభ్యాసం పూర్తి చేసి విద్యార్థి దశ నుంచి అంచలు అంచలుగా రాజకీయంగా ఎదిగారు. 1964లో కర్నూల్ లో బిఎ చదువుకుంటున్న సందర్భంలోని 15 సంవత్సరాల వయసులో విద్యార్థుల సమస్యల పైన సురవరం గళం విప్పి అనేక పోరాటాలను చేపట్టారు. 1960లో కర్నూల్ పట్టణ కార్యదర్శిగా పనిచేస్తూ 1970లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నుంచి నాయకుడుగా 1972లో ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడుగా విద్యార్థి దశ నుంచి చివరకు జాతీయ అధ్యక్షులుగా కూడా ఆయన పనిచేశారు. 1980 -85 సంవత్సరంలో ఆయన జన్మించిన కొండ్రావుపల్లి గ్రామ పరిధిలోని కొల్లాపూర్ నియోజక వర్గంలో సిపిఐ పార్టీ నుంచి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 1998 సంవత్సరంలో జరిగిన 12వ లోక్సభ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు నుంచి గెలుపొంది పార్లమెంటులో అడుగు పెట్టారు రెండుసార్లు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి సురవరం సుధాకర్ రెడ్డి సిపిఐ పార్టీ నుంచి గెలుపొందారు. 2012 సంవత్సరంలో పాట్నా లో జరిగిన సిపిఐ జాతీయ మహాసభల సందర్భంగా ఆయన ప్రధాన సిపిఐ జాతీయ కార్యదర్శిగా నియామకమయ్యారు. తిరిగి 2015లో పుదుచ్చేరిలో జరిగిన జాతీయ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై 2018 వరకు పనిచేశారు. ఆయన పదవీకాలం 2021 వరకు ఉన్నప్పటికీ కొన్ని అనారోగ్య కారణాలవల్ల 2019లో సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తప్పుకున్నారు. సురవరం సుధాకర్ రెడ్డి కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకే పరిమితం కాకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక భూమిక పోషిస్తూ ఆయన కీలకపాత్ర వహించడమే కాక జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుంచి గొప్ప నాయకుడుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రాంతానికి చెందిన సురవరం సుధాకర్ రెడ్డి ఎదగడం పట్ల జిల్లా ప్రజలు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. 25 సంవత్సరాల వయసులోనే జాతీయ స్థాయి ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన నాయకులలో సురవరం రెండవ నాయకుడిగా దేశం లో పేరు ఉంది. ఆయన అకాల మరణం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ తో పాటు వ్యవసాయ కార్మికులు వ్యవసాయ కూలీలు. వివిధ కార్మిక సంఘాలు. తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలలో సాంఘిక చైతన్యం గుర్తుకొచ్చే విధంగా ఆయన చేసిన పోరాటాలను ప్రజలు మర్చిపోలేకపోతున్నారు. నిరంకుశ పాలనలో తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను అణిచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యం చేసి అనేక పోరాటాలు చేశారు. ఆయన చేసిన సేవలను ఎంత చెప్పుకున్న తక్కువని అని









చెప్పవచ్చు విలువలతో కూడిన రాజకీయాలు చేసిన నాయకులలో సురవరం సుధాకర్ రెడ్డి మొట్టమొదటి స్థానంలో ఉన్న నాయకుడిగా దేశవ్యాప్తంగా రాజకీయాలలో వివిధ పార్టీల నాయకులు చర్చించుకుంటున్నారు. జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శిగా ఆయన మరణం దేశవ్యాప్తంగా ప్రజలు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు శోకసముద్రంలో ఉన్నారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రాంతానికి చెందిన ఆయన ఈరోజు మరణించడం పట్ల తన పుట్టిన గ్రామం కొల్లాపూర్ నియోజక వర్గం కోడేరు మండలం కొండ్రావుపల్లి తన సొంత గ్రామం లో శనివారం ప్రజా ప్రతిభ ప్రతినిధి ఆ గ్రామంలో పర్యటిస్తూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆ గ్రామ ప్రజలతో అనేక ఆసక్తికరమైన విషయాలు తెలుసుకున్నారు. సందర్భంగా సురవరం జన్మించిన ఆయన అమ్మమ్మ ఇల్లు తో పాటు ఆ గ్రామంలో ఆయన బాల్యంలో ఆటలాడుకుంటున్న ప్రాంతాన్ని సందర్శించారు. అంతేకాక ఆయన సొంత గ్రామం జోగులంబ గద్వాల జిల్లా కంచుపాడు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొల్లాపూర్ నియోజక వర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీని పూర్తిస్థాయిలో బలంపేతం చేయడంలో సురవరం సుధాకర్ రెడ్డి పాత్ర క్రియాశీలకంగా ఉందని చెప్పవచ్చు అప్పట్లోనే ఆ ప్రాంతంలో అనేకసార్లు గ్రామాలలో పర్యటించి భూస్వాములు పెత్తందారుల దాడులను ఎదుర్కొంటూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ ప్రజల సమస్యలపై ఆయన అనేక పోరాటాలు చేసి ఈ ప్రాంతంలో చెదరని ముద్ర వేసుకున్నారు. ఇలాంటి గొప్ప నాయకుడు మరణం అందరికీ తీరని లోటు అని పలువురు ఆయన మృతికి తీవ్ర ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ దేవుడు వారి కుటుంబానికి ఆయురా రోగ్యాలు కల్పించాలని ఆకాంక్షిస్తూ జోహార్లు ప్రకటించారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన, కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పి మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇప్పటి వరకు 18 అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థలకు 100 గజాల పరిధిలో ఎక్కడా కూడా టోబాకో, మద్యం విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ టెస్ట్ నిర్వహించేందుకు వీలుగా పోలీసు, ఎక్సైజ్ శాఖ వద్ద అవసరమైన మేర మూత్ర పరీక్ష కిట్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వినాయక నిమజ్జనం సందర్భంగా మద్యం షాపులు మూసి వేయాలని, దీనికి సంబంధించిన ఆదేశాలను వెంటనే జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి సాగు జర్గకుండా పక్కా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. గంజాయి సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సహాయాన్ని రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గంజాయి కేసులలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అన్నారు. జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా పిల్లలకు సిగరెట్ లిక్కర్ అమ్మకుండా చూడాలని, దీనిపై గ్రామ పంచాయతీలలో తీర్మానాలు చేయాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఎస్పి మహేష్ బి గీతే మాట్లాడుతూ, జిల్లాకు గంజాయి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులు సమయంతో పని చేయాలని అన్నారు. జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికుల పై నిఘా పెట్టాలని అన్నారు. సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీఓ లు వెంకటేశ్వర్లు రాధాబాయి డిఏఓ అఫజలి బేగం, డిఇఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, ఎక్సైజ్ ఇరిగేషన్ లేబర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్, ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



సెప్టెంబర్ 4న వేములవాడలో.. 6న సిరిసిల్లలో వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా కలెక్టర పీస్ కమిటి సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి నిర్వహించారు. సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబి పండుగ, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం కార్యక్రమాలు సిరిసిల్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 4న వేములవాడలో, సెప్టెంబర్ 6న సిరిసిల్లలో వినాయక నిమజ్జనం జరగాలని, దానికి తగిన విధంగా రెవెన్యూ,, నీటిపారుదల, పోలీస్ ఫిషరీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ మండపాలకు నిమజ్జనం రోజు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఎటువంటి కోతలు లేకుండా కొనసాగాలని, నిమజ్జనం పాయింట్లు వద్ద పవర్ జనరేటర్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణళిక, గణేష్ నిమజ్జానికి రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 3 చొప్పున క్రేన్లు, 10 మంది చొప్పున గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు సిరిసిల్ల పట్టణంలో 1, వేములవాడ పట్టణంలో 1 అగ్నిమాపక వాహనం, ఇతర ప్రాంతాలకు టూ వీలర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ మూసి వేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని మకలెక్టర్ సూచించారు. వినాయక మండపాల వద్ద సరైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి అనువైన ప్రాంతాలను పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది సహకారంతో గుర్తించాలని కలెక్టర్ పంచాయతీ అధికారిని ఆదేశించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను, మిద్ ఉల్ నబీ పండుగ నిర్వహించేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, మిలాద్ ఉన్ నబి, గణేష్ నిమజ్జనం కలిసి వస్తున్న నేపథ్యంలో మతసామరస్యం దెబ్బతినకుండా పకడ్బందీ భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమావేశంలో ముస్లిం మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కి నివాళులు అర్పించిన సీపీఐ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.


అమరచింత పట్టణ కేంద్రం యూనియన్ బ్యాంక్ దగ్గర సిపిఐ పార్టీ అమరచింత పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు యోధుడు పేదల పక్షపాతి ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ అయన కమ్యూనిస్టు పార్టీకి, పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడుతూ అతని ఆదర్శవంతమైన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అయన ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఏ. రవీందర్ మండల సహాయ కార్యదర్శి ఎ.భాస్కర్ సీనియర్ నాయకులు, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ, రఘు, కుమార్, గీతమ్మ ,పద్మ, వరలక్ష్మి,ఎర్రన్న, తిరుపతి, కథలప్ప, లక్ష్మీనారాయణ, సౌలు సామేలు వినోద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ఎంకు పాత్రికేయుల సన్మానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం) హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టిన ముహమ్మద్ ముజీబొద్దీన్ ను, పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో పాత్రికేయులు సయ్యద్ మజఫర్ అలీ, యం.ఏ.రహీం, హామిద్ఆలీ, మాజిద్, షఫ్ హీం పాల్గొన్నారు.




# కిషన్ పోల్ ఎమ్మెల్యేను కలిసిన గూడెం విక్రం రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

రాజస్థాన్ పర్యటనలో ఉన్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కుమారుడు యువనాయకులు విక్రమ్ రెడ్డి జైపూర్ లోక్ సభ పరిధిలోని కిషన్ పోల్ (జైపూర్ సిటీ) ఎమ్మెల్యే అమీనుద్దీన్ ఖాజీ ని శనివారం సాయంత్రం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు తెలియచేశారు ఎమ్మెల్యే అమీనుద్దీన్ ఖాజీ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మేరాజ్ ఖాన్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు



# గణేష్ నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులకు శనివారం సీఐ మొగులయ్య అవగాహనా సదస్సు నిర్వహించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటును ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో భక్తి భావంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని, డీజేలకు అనుమతి లేదని పేర్కొన్నారు.



# నియోజకవర్గంలో దాదాపు 25వేల ఎకరాల పంట నష్టం వాటిల్లింది.

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఇటీవల జిల్లాలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు ఆదిలాబాద్ నియోజకవర్గంలో దాదాపు 25 వేల ఎకరాల పంట నష్టం వాటిలిందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు.శనివారం రూరల్ మండలం చాందా గ్రామంలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా పలు గ్రామాలలో భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలకు పెనుగంగ,సాత్నాల,మత్తడి వాగు వరద ఉధృతి కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.నష్టపోయిన పంటలలో సర్వే త్వరగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.పర్యటనలో అశోక్ రెడ్డి,శ్రీనివాస్,సత్యం,రంగన్న తదితరులు ఉన్నారు.



# జిల్లాలో అధికారికంగా నిర్వహించిన పొలాల పండుగలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్శి షా,జిల్లా ఎస్పీ అఖిల మహాజన్

## తాంసి లో చారిత్రాత్మక ఘట్టం,రాబోయే రోజుల్లో ఆదిలాబాద్ పర్యాటక కేంద్రం

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :




జిల్లా ఆదిలాబాద్,తాంసి మండలంలో శనివారం నిర్వహించిన “పొలాల పండుగ – ఎద్దుల పండుగ” జాతర కార్యక్రమం ఎంతో ఘనంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ లను గ్రామస్తులు సంప్రదాయ మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.స్టేట్ టీమ్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ఆద్యకళా ప్రొఫెసర్ జయదీర్ తిరుమలరావు జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభోత్సవంలో జ్యోతి ప్రజ్వలన చేసి పండుగకు శుభారంభం చేశారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ,ఈ పండుగలు గ్రామీణ జీవనశైలిలోని సంప్రదాయాలను,వ్యవసాయానికి ఉన్న గౌరవాన్ని ప్రతిబింబించే వని అన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు జ్ఞాపికను అందజేయడం జరిగింది.జిల్లాలో పొలాల పండుగ మన సంస్కృతిని, సంప్రదాయాలను,వ్యవసాయాన్నీ ప్రతిబింబించే పండుగ ప్రాశస్త్యాన్ని నలుదిశలా చాటిచెప్పేలా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా ఘనంగా నిర్వహించుకున్నామని,వచ్చే ఏడాది ఆదిలాబాదు నుండే కాదు హైదరాబాదు నుండి పర్యాటకులు వచ్చేలా యువత కలసికట్టుగా కృషి చేయాలని తెలిపారు.ప్రొఫెసర్ మాట్లాడుతూ తాంసి మండలం లో ఒక ఆహ్లాదకరమైన వాతావరణం,పచ్చదనం తో ఎన్నో హంగులతో,పారే నది తో,ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ నేల లో ఇంతటీ మహత్తర ఘట్టాన్ని ఈ రోజు ఇక్కడ ఏర్పాటు చేసుకున్నామని,అందుకు జిల్లా కలెక్టర్,గ్రామ ప్రజలు,జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందించి మంచి కార్యక్రమానికి పునాది వేయడం జరిగిందనీ అన్నారు.ఇది ప్రకృతి పండుగ యువత ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ముందుకు రావాలని కోరారు.జిల్లా కలెక్టర్ నుద్దేశించి మాట్లాడుతూ ఆయన యువకుడు కాదు వృద్ధుడు,తలపండిన వారు,ఆలోచన లో జ్ఞానం కలిగినవారు అని కొనియాడారు.కలెక్టర్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి అందరితో సమావేశాలు నిర్వహించుకుని ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లను తావివ్వకుండా అందరి సహకారం తో విజయవంతం చేశారని కృతజ్ఞతలు తెలిపారు.ఆదిలాబాద్ జిల్లాకు వందేళ్ల చరిత్ర ఉందని,ఈ ప్రకృతి పండుగ రైతులు,మానవులు,పశువులు ప్రకృతితో ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగాల తో కూడుకున్న ఈ పండుగ గురించి తెలంగాణ లో తెలియజేయబోతున్నామని,ఇది ఈ ఏడాది నుండే ప్రారంభించుకున్నామని,ప్రతీ ఏడాది ఇలాగే ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు.బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఈ రోజు ఎంతో శుభదినమని,ఈ పండుగను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం ఇదే ప్రథమం అని,భవిష్యత్తులో తరతరాలకు గుర్తుండిపోయే రోజని అన్నారు.ఈ పండుగ రోజూ ఉపవాసం ఉండి ఎద్దులను అలంకరించి హనుమాన్ ఆలయం చుట్టూ త్రిప్పుతూ పండుగను నిర్వహించుకుని ఉపవాసదీక్ష విరమిస్తారన్నారు.ఈ సందర్భంగా మంచి అలంకరణలతో ఉన్న ఎద్దుల ను గుర్తించి మొదటి,రెండవ,మూడవ బహుమతులు అందజేశారు.తాంసి కి మంచి చరిత్ర ఉందని,రానున్న రోజుల్లో మంచి టూరిజం గా చరిత్రకెక్కుతుందని,అందుకు పర్యాటకరంగం గా తయారయ్యేలా యువత చొరవ చూపాలని జిల్లా ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ తిరుమల ఆద్వర్యంలో సారధి కళాకారుల ఆట పాట,మిట్టురవి బృంద కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ మహోత్సవం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ట్రైనీ కలెక్టర్ సలోని,గ్రంథాలయ ఛైర్మెన్,మల్లెపూల నర్సయ్య,అడ్డి భోజారెడ్డి,రవికిరణ్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొలాల అమావాస్య రోజు భక్తులకు పండ్ల పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

పొలాల అమావాస్యను పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక చౌక్ యందు గల శని దేవుని ఆలయానికి విచ్చేసిన భక్తులకు పండ్లు పంపిణి చేసిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి.



# తక్షణం యూరియా సరఫరా చేయండి

## ఆర్‌ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):

రాష్ట్రానికి ఆర్‌ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్‌ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్‌ఎఫ్సిఎల్ తెలంగాణసేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.





# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

## -ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ

## -ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బిఆర్ఎస్

హైదరాబాద్,ఆగస్ట్ 23(సమయజ్యోతి):

సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించు కున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావలని కూడా బిఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీ-సుల్లో పేర్కొనలేదని సమా చారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యే లపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీ యాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటు-న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసన సభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసే లోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తి కరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యం లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలించి కాంగ్రెస్ లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదు గురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయ వాదులతో స్పీకర్ చర్చించారని సమా చారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీ సులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తున్నది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణ మోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీ-సులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.



# టెక్నికల్‌గా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నా

## -సిఎం రేవంత్‌ను మాత్రం కలిశా-నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల,ఆగస్ట్ 23(సమయజ్యోతి):

టెక్నికల్‌గా తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్ లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీ-స్ పంపారని తెలిపారు. నోటీ-స్‌పై న్యాయనిపుణులతో మాట్లాడి రి÷-లపై ఇస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం స్పీకర్ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యాక్షన్‌లోకి దిగారు. వచ్చే వారం నుంచి విచారణ ప్రారం భించనున్నారు. ఈ క్రమంలో ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చారు. వారి విచారణ ముగిసిన తర్వాత మరి కొందరికి కూడా నోటీ-సులు ఇచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీ-సులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీ-సులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాల యానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలి పారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు. తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయం గా తన అడుగులు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివ రించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసు కుం టానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి బీఆర్ఎస్ నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉందని తెలిపారు.

# సహస్ర తల్లిదండ్రుల ఆందోళనతో ఉద్రిక్తత

## కేసును తప్పదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం

## హతంక బాలుడిని ఉరితీయాలని డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):

కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో పదేళ్ల బాలిక సహస్ర హత్య కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. నిందితుడు మైనర్ అని చెప్పి కఠిన శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చంపాడని చెప్పడం సరికాదన్నారు. ఈ క్రమంలోనే బంధువులు, స్థానికులతో కలిసి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు జాతీయ రహదారిపై బాలిక తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. తమ కుమార్తెను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతడిని ఎన్‌కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. బాధితుల ఆందోళనతో కూకట్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు- చేసుకుంది. సహస్ర తల్లి రేణుక స్టేషన్ ఎదుట గుండెలవిసేలా రోదించారు. కూతుర్ని హత్య చేసినట్లు- ఆ అబ్బాయిని హత్య చేయాలి. నా మీద, నా భర్త మీద ఎన్నో ఆరోపణలు చేశారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని మేము చంపుకున్నామని నా మీద విమర్శలు చేశారు. నా కొడుకు ఆలోచన తీరు మారింది. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలని సహస్ర తల్లి వాపోయింది. ఆందోళన తీవ్రతరం కావడంతో సహస్ర తల్లిదండ్రులని, కుటుంబ సభ్యుల్ని పోలీసులు మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. నిరసనతో మూసాపేట్ నుంచి జేఎన్టీయూ వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. సహస్ర తల్లిదండ్రులు, ఆందోళనకారులతో పోలీసులు చర్చిస్తున్నారు. కచ్చితంగా న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో సహస్ర కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

# స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పందేరం

## -పిసిసి కోర్ కమిటీలో నేతల అభిప్రాయం

## -స్తానిక ఎన్నికల వ్యూహంపై చర్చించిన భేటీ

హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):

స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎం రవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ- సభ్యుల సమావేశం జరిగింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్మాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు- సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు- సమాచారం.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

## అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

## వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి






హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):

ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణ లో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పు కున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీక రించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిం దన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో - క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

# చెన్నూరు ఎస్‌బిఐ వ్యవహారంలో విస్తుపోయే నిజాలు

## రూ.12.61 కోట్ల బంగారం, రూ.1.10 కోట్ల నగదు అపహరణ

## పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ అధికారులు

**చెన్నూరు,ఆగస్ట్23(సమయజ్యోతి):**

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్‌బీఐ-2 బ్రాంచిలో బంగారం, నగదు భారీగా అపహరణకు గురైనట్లు- అధికారులు గుర్తించారు. బ్యాంకు అధికారుల ఆడిట్ నేపథ్యంలో ఈనెల 21న ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గత 3 రోజులుగా బ్యాంకు, పోలీసు అధికారులు విచారణ జరిపారు. రూ.12.61 కోట్ల విలువైన బంగారం, రూ.1.10 కోట్ల నగదు అపహరణకు గురైనట్లు- తేలడంతో శనివారం బ్యాంకు అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్న మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శెట్‌పల్లి గ్రామానికి చెందిన నరిగె రవీందర్ ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్నారు. అతడితో పాటు- మరో తొమ్మిది మంది అనుమానితులను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. నరిగె రవీందర్, కొంగండి బీరేశ్, నరిగె సరిత, నరిగె స్వర్ణలత అలియాస్ గోపు, ఉమ్మల సురేష్, కొదటి రాజశేఖర్, గౌడ సుమన్, ఎసంపల్లి సాయికిరణ్, ఎల్.సందీప్, మోత్కూరి రమ్యలపై కేసు నమోదు చేసినట్లు- సీఐ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టు-కుని బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ రితీశ్‌కుమార్ గుప్తా స్థానిక బ్యాంకులో విలేకరులతో మాట్లాడుతూ.. జరిగిన ఘటనపై తాము పూర్తి స్థాయిలో విచారణ జరిపి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు. బ్యాంకు ద్వారా వినియోగదారులకు ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

## సుల్తాన్ పూర్ తాండ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన రూప్ కాన్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బాలయ్య

**పరిగి, సమయజ్యోతి ప్రతినిధి, ఆగస్టు, 23**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం సుల్తాన్పూర్ తాండాలో రూపాఖాన్పేట్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు బాలయ్య సందర్శించి విద్యార్థుల యొక్క నోట్ పుస్తకాలను, పాఠ్య పుస్తకాలను, మరియు విద్యార్థుల యొక్క పురోగతిని సమీక్షించి వారి యొక్క ఉన్నత కొరకై నూతనమైన పద్ధతిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన అందించాలని అదే విధంగా వర్క్ షీట్ లను ఎప్పటికప్పుడు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చేయించాలని, విద్యార్థులు లాంగ్ ఆబ్సెంట్ కాకుండా ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి పి . టి.మ్.పేరెంట్ టీచర్ మీటింగ్ ను పెట్టి విద్యార్థుల యొక్క ప్రగతిని వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని, అదేవిధంగా వర్షాకాలంలో విద్యార్థులకు తగు సూచనలు చేయాలని విద్యార్థులను చదువుపించి వారికి మరియు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి. ఆర్. టి. యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచనల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు



## మహా ధర్నాకు బయలుదేరిన టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు

**దేవరకద్ర, సమయజ్యోతి ఆగస్టు 23**

హైదరాబాద్ లో టీచర్ల సమస్యలను పరిష్కరించాలని శనివారం ఇందిరా పార్క్ దగ్గర నిర్వ హించే మహాధర్నాకు టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయ కులు మరియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన ధర్నా లో వారంతా పాల్గొన్నట్లు ఆ ఉపాధ్యాయ సంఘం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల అధ్యక్షుడు కే.శంకర్ తెలిపారు.ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కే రవికుమార్, వెంకటేశ్,జిల్లా కోశాధికారి భాస్కర్, ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, జయంతి,హేమంత్ కుమార్, శర్మ, జగదీశ్వర్, శివరాజ్, ఖాదరయ్య, వెంకటయ్య, పవన్ కుమార్ ,ఖాతలయ్య,చంద్రయ్యా, నవీన్, బోరు కృష్ణయ్య , డి అజయ్, రవీంద్రప్ప నాతోపాటు వివిధ మండలాల సభ్యులు తదితరులు పాల్గొన్నట్లు శంకర్ తెలిపారు.



# నేడు మఖ్దూం భవన్‌కు సురవరం భౌతిక కాయం

## సురవరంకు దత్తాత్రేయ నివాళి

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):**

శుక్రవారం కన్నుమూసిన సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్ నుంచి మఖ్దూం భవన్‌కు తరలించనున్నట్లు- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, ప్రజల సందర్శనార్థం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మఖ్దూం భవన్‌లో భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు- తెలిపారు. అక్కడి నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమ యాత్ర నిర్వహించనున్నట్లు- చెప్పారు. వైద్యవిద్యార్థుల పరిశోధన కోసం సాయంత్రం 5 గంటలకు సురవరం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్లు- ఓ ప్రకటనలో తెలిపారు. ఇదిలావుంటే భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ మాజీ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బండారు దత్తాత్రయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. సురవరం భౌతికకాయానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యార్థి నాయకునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన సురవరం సుధాకర్ రెడ్డి చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని దత్తాత్రేయ కొనియాడారు. నల్గొండ లోక్‌సభ సభ్యునిగా పార్లమెంటు-లో చురు-కై-న పాత్ర పోషించి అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారన్నారు. లోతైన జ్ఞానమున్న నాయకులని, నీతి నిజాయితీకి మారుపేరని పేర్కొన్నారు. సిద్ధాంత వైరుధ్యం ఉన్నప్పటికీ సురవరం సుధాకర్ రెడ్డి విమర్శలు సున్నితంగా చేసేవారని, అనేక విషయాలపై తనతో చర్చించి సమాధానం కూడా సూచించేవారని గుర్తుచేసుకున్నారు. తాను ఆహ్వానించినప్పుడు అనేక సార్లు 'అలై బలై' కార్యక్రమంలో పాలొన్నారన్నారు. మంచి మిత్రుడిని కోల్పోయానని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని.. కష్ట సమయాన ఈ బాధను తట్టు-కోవాలని... కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు- దత్తాత్రేయ పేర్కొన్నారు.

# నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):**

ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌బీటీ- నగర్ మార్కెట్‌లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాపేక్ష లేకుండా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. లేడీ బౌన్సర్లు అంటూ ఆమె మాట్లాడిన తీరు తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు.

# యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్రాల హైడ్రామా

## రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం

## మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):**

రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు- చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు- గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# ఖజానా కేసులో మరో ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):**

చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రిన్స్‌కుమార్ భారతి, రోహిత్‌కుమార్ రజాక్‌లను గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 900 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఖజానా జ్యువెల్లర్స్ డిప్యూటీ- మేనేజర్‌పై కాల్పులు జరిపింది రోహిత్‌కుమార్ రజాక్‌గా గుర్తించారు. ఈ ఇద్దరితో కలిపి ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు- తెలిపారు.

# హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్

## ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి కెటిఆర్ ఆఫర్

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):**

ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కోరారు. ఇటీవల ఆ కంపెనీ సీఈవో శామ్ అల్ట్‌మన్ భారత్‌లో కార్యాలయం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇక్కడ పర్యటిస్తామన్నారు. ఈక్రమంలో కేటీఆర్ ఆయనకు స్వాగతం పలికారు. భారత్‌కు హైదరాబాద్‌ను గేట్‌వేగా అభివర్ణించారు. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రమని పేర్కొన్నారు. తన కార్యకలాపాలు ప్రారంభించడానికి హైదరాబాద్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నుంచి భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించాలని ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పిన క్షూ।ఆఒ ఈఊక్ష సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ఏర్పాటు- చేయాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ కోరారు. వచ్చేనెల భారత్‌లో పర్యటిస్తున్నానని తెలిపిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నగరానికి కేటీఆర్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను భారతదేశానికి సరైన ప్రవేశ ద్వారంగా,అలాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రంగా అభివర్ణించారు. ఈ నగరం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటివి ఉన్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా, ఆపిల్, క్వాల్‌కామ్ లాంటి అనేక గ్లోబల్ టెక్ దిగ్గజాలకు కేంద్రంగా మారిందని, ఇక్కడ సాంకేతిక, స్టార్టప్ రంగాలలో అపారమైన ప్రతిభ ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం, భారతదేశానికి ఆఒ రాజధానిగా రాష్ట్రం మారడానికి అనేక సాహసోపేతమైన చర్యలు తీసుకుందని వివరించారు.

# నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్

## వరుసగా ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు

## ఓ మైనర్ బాలిక ఉండడంతో బయటపడ్డ వ్యవహారం

## పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

**సూర్యాపేట,ఆగస్ట్23(సమయజ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు- ఇటీ-వల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహా స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అతడి వృత్తి కానిస్టేబుల్ కానీ, మరోవైపు అతడో నిత్య పెళ్లి కొడుకు. ఓ మైనర్ అమ్మాయితో పాటు- నలుగురిని పెళ్లి చేసుకున్న అతను మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు (40)ని ఇటీవల సస్పెండ్ చేశారు. ఇప్పటివరకూ అతను ముగ్గురు మహిళలుతో పాటు- మైనర్ బాలికను కూడా వివాహం చేసుకున్నాడని.. ఐదో పెళ్లికి సిద్ధమయ్యాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నట్లు- విచారణలో తేలింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ నరసింహ వెంటనే కృష్ణంరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. మైనర్‌ను వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు- గ్రామీణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు- ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

# అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఆగస్ట్23(సమయజ్యోతి):**

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు- చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.

# అధికారిపై కక్షతో నీటి పురుగులమందు

## విద్యార్థుల అస్వస్థతతో బయటపడ్డ బండారం

**జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్23(సమయజ్యోతి):**

అధికారిపై కక్షతో గురుకుల పాఠశాల సిబ్బంది తాగునీటిలో పురుగుల మందు కలిపడంతో విద్యార్తులు అస్వతస్థకు గురయ్యారు. దీంతో వారంతా ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన జిల్లా కేంద్రం భూపాలపల్లిలో కలకలం రేపింది. పట్టణంలోని గురుకుల విద్యాలయంలో శుక్రవారం కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న ప్రత్యేక అధికారి బి.వెంకన్నపై కక్షసాధింపు చర్యలో భాగంగా సైన్స్ టీచర్ రాజేందర్‌తోపాటు- మరో ఇద్దరు ఉపాధ్యాయులు, వంట మనిషి నలుగురూ కలిసి తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు- విచారణలో తేలింది. నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ కరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తదితరులు పరామర్శించారు. సైన్స్ టీచర్ రాజేందర్ తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు విద్యార్థులు.. కలెక్టర్, ఎస్పీకి తెలిపారు.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

## -అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి-తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా

## -అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్

**బెంగళూరు,ఆగస్ట్23(సమయజ్యోతి):**

ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృత దేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరి గింది. వందలాది మృతదేహాలను స్వయం గా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలి యదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపు లోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగు తోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరో పణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెల రేగింది. పశ్చాతాపం వెంటాడు తుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరి పారు. కేవలం రెండు ప్రదేశా ల్లోనే కొన్ని ఎముకలు కనిపిం చాయి. స్పష్టమైన ఆధారాలు లభించక పోవడంతో సిట్ అధి కారులకు ఫిర్యాదు దారుడైన భీమా ఆరో పణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్య కరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచా రణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీ సులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడు లోనే ఉన్నానని అతడు పేర్కొ నడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధి ,కారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారు జాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయ మాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లి పోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశ మంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమ శేఖర్ రెడ్డి నేతృత్వం లో నాయకులు, మహి ళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# సల్వాజుడుంపై అది సుప్రీం తీర్పు

## -దానిని హోంమంత్రి చదివితే బాగుంటుంది-ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

**న్యూఢిల్లీ,ఆగస్ట్23(సమయజ్యోతి):**

సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు.కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ-. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య పక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు- ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు- గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కామ్రేడ్ సురవరం మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

## సీపీఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా సురవరం కు నివాళి

## సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు

**జూలూరుపాడు ఆగస్టు 23సమయజ్యోతి**

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ జూలూరుపాడు మండలం సమితి ఆధ్వర్యంలో సూరవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. . సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కోండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు.ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్, జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. జాతీయ స్థాయిలో ఆయన ప్రసంగాలు మేధావులు ఆకట్టుకోవటమే కాకుండా ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శమని , ఉన్నారు సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమాలకే కాకుండా తెలుగు ప్రజలకు కూడా తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, గార్ల పాటి వీరభద్రం, చాంద్ పాషా, అనుమల అశోక్ కొండ వీరయ్య, నిమ్మ టూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్ పానుగంటి మహేష్ పసుపులేటి పవన్ తుమ్మ వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ , లక్ష్మయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు




# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్

## మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 23(సమయజ్యోతి):**

బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు- బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

## ఐదుగురు యాత్రికుల దుర్మరణం

**న్యూయార్క్,ఆగస్ట్ 23(సమయజ్యోతి):**

అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు- బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిఫ్ఫీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఎటక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు

**ముంబై,ఆగస్ట్23(సమయజ్యోతి):**

మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగు తన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలు పెట్టింది. ఈ మేరకు ఎలాక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ..నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడు తాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యం తో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది.

# ఉత్తరాఖండ్‌లో మరోమారు వరదలు

## యువతి మృతి...మరో వ్యక్తి గల్లంతు

**డెహ్రాడూన్,ఆగస్ట్23(సమయజ్యోతి):**

ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు, వరదల పరిస్థితి కొనసాగుతోంది. చమోలి జిల్లాలోని థరాలి పట్టణంలో భారీ వర్షంతో తలెత్తిన వరదల దుర్ఘటనల్లో ఓ యువతి మృతి చెందింది. మరో వ్యక్తి జాడ తెలియకుండా పోయింది. ఈ జిల్లాలో ఇప్పటి పరిస్థితి గురించి అధికారులు శనివారం ప్రకటన వెలువరించారు. భారీ వర్షంతో ఈ పట్టణం అతలాకుతలం అయింది. అనేక చోట్ల ఇళ్ల వద్ద భారీ స్థాయిలో బురద మేటలు వచ్చి చేరాయి. అనేక మార్కెట్‌లలో అడుగుతీసి అడుగు వేయడానికి వీల్లేకుండా ఉంది. ప్రజలు ఎక్కడికక్కడ బందీ పరిస్థితిని ఎదుర్కొన్నారు.పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టినట్లు- రాష్ట్ర విపత్కర పరిస్థితుల నిర్వహణ కేంద్రం తెలిపింది. వరద కాలువ తున్ని గధేర పొంగిపొర్లుతూ సమీపంలోని పిందార్ నదిలో ఉధృత రీతిలో చేరుకునే క్రమంలో మధ్యలోని అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. దారి పొడవునా అనేక వాహనాలు బురదలో కూరుకుపొయ్యాయి. ఓ ప్రాంతంలో జరిగి,న దుర్ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. వరదల తీవ్రతకు ఓ వ్యక్తి కొట్టు-కుపోయాడు. ఇప్పటికీ అనేక చోట్ల పలువురి ఆచూకి లేకుండా పోయింది. పరిస్థితిపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. మహిళ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆదేశించారు.



# వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి

**-రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డుతగులుతున్నారు-ప్రతిపక్ష పాత్ర దక్కకపోవడంతో విషం చిమ్ముతున్నారు**

**-స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి-పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సిఎం చంద్రబాబు**








**కాకినాడ,ఆగస్ట్23(సమయజ్యోతి):**

వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించు కోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగి పోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహా నగరాలుగా మారుస్తాం అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విష ప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండి పడ్డా. స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారం, భాగాస్వామ్యంతోనే దీనిని సాధించగలమని అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. దీనిని విస్మరించడం వల్లనే అంటు- వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ..



చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తా చెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటు-న్నాం. పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందని సీఎం తెలిపారు. వైకుంఠపాళి ఆటలు మన రాష్ట్రానికి వద్దు. మనకు అభివృద్ధి కావాలి.. పేదరికం పోవాలి. పేదవాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శులు ముందుకు రావాలి. పెద్దాపురం నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎన్నికల ముందు పింఛన్లు పేరుతో ఎండల్లో తిప్పి వృద్ధుల మరణానికి కారణమయ్యారు. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఎగతాళి చేశారని, వాటిని అమలు చేయడం సాధ్యం కాదన్నారని, అయితే తాము వాటిని అమలు చేసి చూపించామని ఏపీ




సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతిఒక్కరి మొహంలో ఆనందం చూడాలని కోరుకుంటున్నట్టు- తెలిపారు. ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త ఎత్తే కార్యక్రమం చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇంట్లో చెత్త బయట పడేయటం వలన అంటూ వ్యాధులు ప్రబలుతున్నాయి. అక్టోబర్ రెండో తేదీలోపు 85టన్నుల చెత్తను సేకరిస్తాం. టీ-డీపీ, జనసేన, బీజేపీ కలిసి ఏర్పాటు- చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మొహంలో ఆనందం చూడాలి

# ఆదాయం తగ్గి.. అప్పులు పెరిగాయి

**ఆందోళన కలిగిస్తున్న కాగ్ నివేదికలు**

**ఎక్స్ వేదికగా ఆర్థిక పరిస్థితిపై జగన్ విమర్శలు**

**అమరావతి,ఆగస్ట్23(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీ-డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు- నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు- మాత్రమే.. కానీ, టీ-డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు- అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..

# సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

**సిట్ ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పా**

**అరెస్ట్ చేశారంటూ అసత్య ప్రచారం చేశారు**

**మాజీమంత్రి నారాయణ స్వామి సంచలన వ్యాఖ్యలు**

**చిత్తూరు,ఆగస్ట్23(సమయజ్యోతి):**

ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో శుక్రవారం రోజు వైసీపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామిని సిట్ అధికారులు ప్రశ్నించారు.. దాదాపు 6 గంటల పాటు నారాయణస్వామిని విచారించిన సిట్ అధికారులు కీలక విషయాలు రాబట్టారని.. ఆయన కీలక సమాచారం ఇచ్చారని, ల్యాప్‌టాప్ కూడా సీజ్ చేశారని వార్తలు వచ్చాయి.. అయితే, సిట్ విచారణపై మరోసారి మీడియాతో మాట్లాడిన మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి.. ఆసక్తికర విషయాలు వెల్లడించారు.. సిట్ వారు సహకరించారు.. వారు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను... కేసుతో నాకేం సంబంధం లేదు.. అంతా పైవాళ్లే చేశారని నేను ఎక్కడ సిట్ అధికారులకు చెప్పలేదని స్పష్టం చేశారు.. సిట్ అధికారులు ఇబ్బంది పడే ప్రశ్నలు అడిగినా.. నేను సమాధానం చెప్పాను... నన్ను అరెస్టు చేశారంటూ కొందరూ అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. నేనెప్పుడూ నీతిగా, నిజాయితీ బతికాను... ఎప్పుడూ తప్పు చేయలేదు.. అవినీతి చేయలేదన్నారు నారాయణస్వామి.. ఇక, నాకు ల్యాప్‌టాప్ అంటే ఏంటో.. దానిని ఎలా వాడాలో కూడా తెలియదు.. నాకు వాట్సాప్ వాడటం కూడా రాదన్నారు.. ల్యాప్ టాప్ సిట్ అధికారులు తీసుకుని పోలేదన్నారు.. ప్రభుత్వం తరపున మద్యం అమ్మకాలు చేస్తే అవినీతికి అవకాశం ఉండదు అని తెలిపారు.. ప్రైవేటు- గా అమ్మకాలు సాగిస్తేనే అవినీతి జరుగుతుందన్నారు.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో పాల ప్యాకెట్ల కంటే మద్యం 24 గంటలకు దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. నేను ఎక్కడ తప్పుడు సంతకాలు పెట్టలేదు... నేను ఏంటో చంద్రబాబుకు తెలుసు.... నేను మంచోడినని ఆయనే చెప్పారని గుర్తుచేసుకున్నారు.. మరోవైపు, జగన్ ఎప్పుడూ పిలిచి చెప్పిన పనులు చేయాలని నాకు చెప్పలేదు... ఎప్పుడూ పిలిస్తే అప్పుడు విచారణకు వెళ్తాను అన్నారు.. ఎనిమిది కోట్లు- దొరికిందని అసత్య ప్రచారం చేశారని మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి మండిపడ్డారు..

# కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచన**

**గుంటూరు,ఆగస్ట్23(సమయజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పీఎం జేవీకే, పీఎం సూర్యఘర్ పథకాల అమలు, క్షేత్రస్థాయి సమస్యలపై గుంటూరు కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. మైనారిటీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించే పీఎంజేవీకే పథకంలో జగన్ తప్పుడు బిల్లులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. కేంద్రం నిర్వహించిన ఆడిట్‌లో ఈ విషయం వెల్లడైందన్నారు. ఆ తప్పులు సరిదిద్ది గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మైనారిటీ- రెసిడెన్షియల్ స్కూల్, జీజీహెచ్ విస్తరణ పనులు, ఆటోనగర్‌లో కార్మికుల కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రం, అంజుమన్ ల్యాండ్‌లో మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు- చేయనున్నట్టు- తెలిపారు. సూర్యఘర్ పథకం కోసం దరఖాస్తులు వచ్చినా.. సౌర ఫలకాల ఏర్పాటు విషయంలో ఆలస్యం జరుగుతోందన్నారు. బ్యాంకు రుణాలు, పథకానికి సంబంధించిన పోర్టల్‌లో ఉన్న ఇబ్బందులు, అధికారులు- లబ్ధిదారుల మధ్య సమన్వయ లోపాలను సరిదిద్దుతామన్నారు.



# విశాఖలో ఆహా ఏమి రుచులు

## దాడుల్లో పాచిపోయిన ఫుడ్ పట్టివేత

**విశాఖపట్నం,ఆగస్ట్23(సమయజ్యోతి):**

విశాఖపట్నంలో రెస్టారెంట్లు, హోటళ్ల తీరు ఇప్పటికీ మారడం లేదు. అదే పాచిపోయిన ఆహారం, అదే నిల్వ ఉంచిన నాన్ వెజ్ వంటకాలను మళ్లీ మళ్లీ వేడి చేసి కస్టమర్లకు సరఫర చేస్తున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రెస్టారెంట్లపై అధికారులు కొద్ది రోజుల క్రితం కొరడా ఝులిపించినా, వారి పద్ధతిలో ఎలాంటి మార్పు రాలేదు. గత నాలుగైదు రోజుల క్రితం వండిన చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు లాంటి వంటకాలను తిరిగి వేడి చేసి ప్లేట్లలో పెట్టడం రోజువారీ పద్ధతిగా మారిపోయింది. తాజాగా విశాఖలోని ఎంవీపీలో ఉన్న 'ఆహా ఏమి రుచులు' రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో 85 కిలోల పాచిపోయిన ఫుడ్ దొరికింది. పాచిపోయిన ఫుడ్ ను అధికారులు స్వాధీనం చేసుకుని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు. కిచెన్ తనిఖీ చేసి పాచిన ఆహారపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత రెస్టారెంట్‌పై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే, తమ కష్టార్జిత డబ్బును ఖర్చు పెట్టి తింటున్నా, నాణ్యమైన ఆహారం లభించడటం లేదని కస్టమర్లు రెస్టారెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాచిపోయిన ఆహారం ఇస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెస్టారెంట్ల నిర్లక్ష్యంతో ప్రజల ఆరోగ్యాలు ప్రమాదంలో పడకుండా.. అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# మా లెక్కలు ఏం తేల్చేది

**మీ లెక్కలు ఇప్పటికే జనం తేల్చారు**

**బట్టలూడదీసినా బుద్ధిరాలేదు: చింతమనేని**

**అమరావతి,ఆగస్ట్23(సమయజ్యోతి):**

వై నాట్ 175 అంటే వైసీపీ బట్టలు ఊడదీశారు.. జగన్ బట్టలు నైతికంగా ఊడతీశారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు.. అమరాతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైసీపీ నేతలు ఎవర్ని బెదిరిస్తున్నారు..? అని ప్రశ్నించారు.. ఇక, మా గొప్పతనం వల్ల మేం గెలవలేదు... వైసీపీ అరాచకాలు వల్ల గెలిచామని చెప్పుకొచ్చారు.. మా లెక్కలు తేలుస్తారా..? ఏ లెక్కలు ఉన్నాయని తేలుస్తారు? అంటూ మండిపడ్డారు.. వైసీపీకి ప్రజలు రాజకీయ గోరి కట్టే రోజు దగ్గరలోనే ఉందన్న ఆయన.. దోపిడీదారులకు తమ అండ దండ ఉందని జగన్ నేతృత్వంలో వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు.. జగన్ కు, అతని అనుచరులకు కాల్చి ఎక్కడ వాతలు పెట్టకూడదో అక్కడ ప్రజలు వాతలు పెట్టినా బుద్ధిరాలేదని ఫైర్ అయ్యారు.. తాను చేసిన దోపిడీకి భార్యను కేసులో ఇరికించి పారిపోయిన పేర్ని నాని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై నోరూపారేసుకుంటు-న్నాడు.. దోచుకోవడం, దోపిడీ చేయటమే వైసీపీ సిద్ధాంతమని దుయ్యబట్టారు చింతమనేని.. అధికారం ముసుగులో చేసిన అరాచక దాడులు మరిచారా? అని ప్రశ్నించిన ఆయన.. చేపల దొంగతానినికి పాల్పడ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి మద్దతుగా జగన్ అనుచరవర్గమంతా వచ్చింది.. కొల్లేరుకు వలస పక్షులు వచ్చినట్లు- అప్పుడప్పుడు దెందులూరుకు అబ్బయ్య చౌదరి వస్తాడు.. ఎప్పుడు ఎప్పుడు టీ-డీపీలో చేరాలా అని అబ్బయ్య చౌదరి ప్రయత్నిస్తున్నాడు..




## ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఇష్టపడ్డా

# భారత క్రికెటర్ రింకు సింగ్



భారత క్రికెటర్ రింకు సింగ్ ఇటీవల లోక్?సభ ఎంపీ ప్రియా సరోజ్?తో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి?లో వీళ్ల పెళ్లి ఉండనుంది. అయితే రింకునేమో మైదానంలో సిక్స్?లు బాదుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. మరోవైపు అతడి కాబోయే భార్య ప్రియా ప్రజల కోసం రాజకీయల్లోకి వచ్చి ఎంపీ అయ్యింది. 2022 ఐపీఎల్?లో మ్యాచ్ సందర్భంగా ప్రియను తొలిసారి చూసినట్లు రింకూ తెలిపారు. మ్యాచ్ కోసం ప్రియ ముంబయికి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజ్?లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. అలా తనకు ఆమెపై ప్రేమ మొదలైందని వెల్లడించాడు. చూడగానే ఆమెనే తనకు సరైన భాగస్వామి అనిపించిందని, కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం సరిపోలేదని అన్నాడు. కొన్ని రోజుల తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించాడట. అప్పుడు ప్రియకు మెసేజ్ చేసినట్లు చెప్పాడు.ఇక అప్పటి నుంచి ఆమెతో రోజూ మాట్లాడేవాడని అన్నాడు. ఇరువురు ఫోన్లో ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లట. అలా కొంత కాలం తర్వాత పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం ప్రియ ఎంపీ అయ్యారు. ఆమె ఎంపీ అయ్యాక కూడా తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం మార్పు రాలేదని రింకూ తెలిపాడు.అయితే ఎంపీగా ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం, మరోవైపు తాను కూడా వరుస క్రికెట్ మ్యాచ్?లతో బిజీగా ఉండడం వల్ల ఇద్దరికీ సరదాగా మాట్లాడుకోడానికి సమయం దొరికేది కాదని అన్నాడు. అందుకే రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని పేర్కొన్నాడు. అలాగే కెరీర్ పరంగా అవసరమైన సమయంలో సలహాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని రింకూ అన్నాడు.జూన్ 08న లఖ్?నవూ సెంట్రమ్ హొటల్‌లో రింకూ– ప్రియా సరోజ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పీయూష్ చావ్లా, ఉత్తరప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ హాజరయ్యారు. అలాగే పలువురు రాజకీయ నేతలు కూడా వచ్చారు. అయితే ఈ వేడుకకు బాలీవుడ్ స్టార్ హీరో, కోల్?కతా నైట్ రైడర్స్ జట్టు ఓనర్ షారుక్ ఖాన్?ను కూడా రింకూ ఆహ్వానించాడు. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా షారుక్ ఎంగేజ్?మెంట్ ఈవెంట్?కు రాలేకపోయారని రింకూ వెల్లడించాడు. ప్రియా సరోజ్ ఉత్తర్?ప్రదేశ్? మచ్లీషహర్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆమె తండ్రికి సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం ఉంది. పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీగా సేవలు అందించారు. 2022లో ఆమె తండ్రి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రియా ప్రచారంలో చురుగ్గా పాల్గొని అందరి దృష్టిలోకి వచ్చారు.




# ప్రాక్టీస్ ప్రారంభించిన విరాట్ కోహ్లి

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ప్రాక్టీస్ ప్రారంభించాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన కోహ్లి.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలోనే భారత జట్టు తరపున వన్డేల్లో పునరాగమనం చేసేందుకు కోహ్లి కసరత్తు చేస్తున్నాడు. ఆస్ట్రేలియాతో మూడువన్డేల సిరీస్‌తో కోహ్లి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా ఈ సిరీస్ జరగనుంది. ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్న విరాట్ కోహ్లి.. మళ్లీ ఆటపై పట్టు పెంచుకునేందుకు ముందుగానే సన్నాహకాలు ప్రారంభించాడు. లార్డ్స్ వేదికగా ఇండోర్ నెట్స్‌లో రెండు గంటలపాటు బ్యాటింగ్ సాధన చేశాడు. స్పిన్, ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. కోహ్లితో పాటు రోహిత్ శర్మ కూడా వన్డేల్లోనే కొనసాగుతున్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు వీరిద్దరూ టీమ్‌లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే దీనిపై ప్రస్తుతానికి అనిశ్చితి నెలకొంది. వారి వయసు రీత్యా వన్డే ప్రపంచకప్ ఆడటం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం కూడా మొదలైంది. అయితే ఈ వాదనను తాజాగా బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా ఖండించాడు. ఓ ఇంటర్వ్యూలో రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు ఇంకా వన్డే క్రికెట్ ఆడుతున్నారని, కాబట్టి వారి వీడ్కోలు గురించి ఇప్పుడే ఆలోచించాల్సిన అవసరం లేదని తెలిపారు. "వారు ఇంకా రిటైర్మెంట్ తీసుకోలేదు కదా? రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇద్దరూ వన్డేలు ఆడుతున్నారు. వారు రిటైర్ కానప్పుడు మీరు వారి వీడ్కోలు గురించి ఎందుకు చింతిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు చాలా ఫిట్‌గా ఉన్నారని, మంచిగా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# గిల్ రాకతో ఇది మరింత బలపడిన భారత్

టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు.శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో %ఖూా% 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

# ఇమ్రాన్ తాహిర్ అద్భుత బౌలింగ్




కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2025 తొమ్మిదవ మ్యాచ్‌లో, గయానా అమెజాన్ వారియర్స్ ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్‌పై 83 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. గయానాకు చెందిన 46 ఏళ్ల అనుభవజ్ఞుడైన ఆటగాడు అద్భుతంగా ప్రదర్శన ఇవ్వడం ద్వారా తన జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ స్పిన్నర్ ఎ.ా ల క న్ ,s

జట్టులోని సగం మందిని కేవలం 24 బంతుల్లోనే పెవిలియన్‌కు పంపాడు. గయానా అమెజాన్ వారియర్స్ కెప్టెన్ ఇమ్రాన్ తాహిర్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఫాల్కన్స్ జట్టును మోకరిల్లేలా చేశాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అమెజాన్ వారియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. షాయ్ హెూప్ 54 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 82 పరుగులు చేయగా, అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ షిమ్రాన్ హెట్మెయర్ కేవలం 26 బంతుల్లో 65 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో రాణించాడు. దీంతో పాటు, రొమారియో షెపర్డ్ 8 బంతుల్లో 25 పరుగులతో అజేయంగా నిలిచాడు.

షెపర్డ్ తన ఇన్నింగ్స్‌లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా నిలిచాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్ జట్లు కేవలం 128 పరుగులకే ఆలౌట్ అయ్యాయి. అమెజాన్ వారియర్స్ తరపున కెప్టెన్ ఇమ్రాన్ తాహిర్ ఘోరంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 21 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో అతను ఒక మెయిడెన్ ఓవర్ కూడా వేశాడు. షకీబ్ అల్ హసన్, ఇమాద్ వసీం, ఒసామా మీర్, షమర్ స్ప్రింగర్, ఒబెద్ మెక్కాయ్ వికెట్లను తాహిర్ పడగొట్టాడు. టీ20 క్రికెట్‌లో ఇది అతనికి నాలుగో 5 వికెట్ల పడగొట్టడం. ఈ మ్యాచ్‌లో ఆంటిగ్వా, బార్బుడా ఫాల్కన్స్ బ్యాట్స్‌మెన్ చాలా పేలవంగా బ్యాటింగ్ చేశారు.

కరీమా గోర్ జట్టు తరపున 31 పరుగులు చేయగా, బెవాన్ జాకబ్స్ 26 పరుగులు చేశారు. ఫాబియన్ అలెన్ 22 పరుగులు చేశాడు. ఇది కాకుండా, ఏ బ్యాట్స్‌మెన్ కూడా క్రీజులో నిలవలేకపోయారు. ఇమ్రాన్ తాహిర్ తప్ప, గయానా తరపున రొమారియో షెపర్డ్, డ్వేన్ ప్రిటోరియస్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. గుడకేష్ మోతి ఒక వికెట్ తీశారు. గయానా అమెజాన్ వారియర్స్ వరుసగా రెండో మ్యాచ్ గెలిచింది. ఈ సీజన్‌లో అమెజాన్ వారియర్స్ ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. అంతకు ముందు, వారు సెయింట్ కిట్స్, నెవిస్ పేట్రియాట్స్‌లను ఓడించారు. 4 పాయింట్లతో, ఆ జట్టు పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉండగా, ఆంటిగ్వా 5 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది.


# కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం తండ్రి కమల్ గురించి శృతిహాసన్

సెలబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండెడ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దానీ ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే – కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు–బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు–కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷–టసైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, –టె–క్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు–స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.



# కాంతారా ప్రీక్వెల్ ద్వారా వందకోట్లపై దృష్టి

కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన 'కాంతార' సినిమా పాన్–ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేవలం కన్నడలోనే కాకుండా, తెలుగు స్టేట్స్‌లో కూడా భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఆ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, మేకర్స్ ప్రీక్వెల్‌ని తో రాబోతున్నారు. ఈ ప్రీక్వెల్ అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానుంది. అయితే అసలు హాట్ టాపిక్ ఏమిటంటే.. ఈ సినిమా కోసం మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్ల మేర డీల్ గా మేకర్స్ క్విట్ చేస్తున్నారట. ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తం అని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటి కీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్ లో హిట్ అవుతుంది అని చెప్పడానికి లేదు. ఇప్పుడు వరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎ÷–జగైట్ చేసే సాలిడ్ కంటెంట్, –ట్రైలర్, ప్రోమోస్ కూడా రాలేదు. అయినప్పటికీ, మేకర్స్ భారీ బిజినెస్ ఆశిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సినిమాలు బిజినెస్ విషయంలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'కాంతార ప్రీక్వెల్' కోసం ఇంత భారీ మొత్తం పెట్టడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు వస్తారా అన్నదే పెద్ద ప్రశ్న. మరి ఈ రూ.100 కోట్ల డీల్ నిజంగా జరుగుతుందా? లేక ఇది కేవలం మార్కెటింగ్ హైప్ మాత్రమేనా? అన్నది చూడాలి.



# కింగ్డమ్ నుంచి అన్నా...పాట విడుదల

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్–టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి




స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొం[illegible] సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ నేపథ్యంలో సాగే పాటే ఇది.



# రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది

## నచ్చలేదంటే నిర్మాణ లోపంగా భావిస్తాం



నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, –కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా

## తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటు–న్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ– 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటు–డు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే.ఇటీ–వల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే. 12 ఏళ్ల సాధనలో వందకిపైగా ప్రదర్శనలిచ్చారు

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685